SAKSHI

15 MAY 2020

## అన్నయ్య మృతి తట్టుకోలేక..

యానాం/తాళ్లరేవు: అన్నయ్య మృతిని తట్టుకోలేక తమ్ముడు ఆత్మహత్యాయత్నానికి ఒడిగట్టాడు. స్థానికుల కథనం ప్రకారం ఉత్తరప్రదేశ్‌లోని మురాదాబాద్‌కు చెందిన అర్జున్ సింగ్ జార్జిపేటలో గురువారం అద్దాలపై ఆర్ట్ వేసేందుకు ఉపయోగించే యాసిడ్ వంటి ద్రావణాన్ని తాగాడు. అతడిని స్థానికులు యానాం జీజీహెచ్‌కు తరలించారు. అన్నదమ్ముల కుటుంబాలు యానాంలో ఉంటున్నాయని, జార్జిపేట పరిధిలోని నీలపల్లి జమ్మి చెట్టు సెంటర్ సమీపంలో అద్దాలపై ఆర్ట్ వేసే షాపును నడుపుకుంటున్నారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

15 MAY 2020

PRAJA SAKTHI

## వ్యక్తి ఆత్మహత్యాయత్నం

యానాం : ఉత్తరప్రదేశ్ రాష్ట్రం మురాదాబాద్‌కు చెందిన అర్జున్ సింగ్(29) గురువారం అద్దాలపై ఆర్ట్స్‌కు ఉపయోగించే యాసిడ్‌ను తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. గమనించిన స్థానికులు ఆయన్ని వెంటనే యానాం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండంతో కాకినాడ జిజిహెచ్‌కు తీసుకెళ్లారు. ఈనెల 8న తన సోదరుడు జితేందర్ సింగ్ మతి చెందడంతో అర్జున్‌సింగ్ మనస్తాపానికి గురయ్యాడు. ఈ నేపథ్యంలోనే ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్టు భావిస్తున్నారు.



యానాంలో ప్లకార్డులతోనిరసిస్తున్న కార్మికులు

ENADU

15 MAY 2020

15 MAY 2020

యానాం: పుదుచ్చేరి, ముంబయి నుంచి ప్రత్యేక బస్సుల్లో 34 మంది గురువారం యానాం చేరుకున్నారని పరిపాలనాధికారి శివరాజ్ మీనా తెలిపారు.